


# న్యూస్ తెలంగాణ

సమగ్ర తెలుగు దిన పత్రిక

www.newstelangana.in Follow us on:








సంపుటి : 7 | సంచిక :345 | శనివారం, జూలై -12- 2025 | ఎడిటర్ : సాయి మనోహర్ | పేజీలు : 10 | వెల : 3/-

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahaboob Nagar, Nizamabad, Rajanna Sirisilla.


# ఆర్థిక వనరు జనాభానే

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అమరావతిలో సమ్మిట్



- హాజరైన సీఎం చంద్రబాబు
- -జనాభా పెరగాలని పిలుపు
- రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై ఫోకస్ పెట్టాం: చంద్రబాబు
- మన దేశానికి అతిపెద్ద ఆర్థిక వనరు జనాభానే అన్న చంద్రబాబు
- అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతమేనన్న సీఎం
- జనాభా పెరుగుదలను తాను సమర్థిస్తున్నానని వ్యాఖ్య



జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు మిగతా2లో...



# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసి రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకల పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిం భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాద కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీ రుద్దే ప్రయత్నం చేస్తుందనిమిగతాది 2లో...

## ఏపీ మద్యం కుంభకోణం కేసులో


# నిందితుల ఆస్తుల జప్తు

### విజయవాడ కోర్టు అనుమతి

రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు

ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీలోగా నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు



# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

2లో

మోహన్ భగవత్ వ్యాఖ్యలు


మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

## పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

అధికారులకు సిఎం చద్రబాబు సూచన




## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య




# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తాజ్ కృష్ణ హొటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హొటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా



మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును


పెంచిన ట్రంప్ ప్రభుత్వం

రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు

యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు



## వంశీచందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11** ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గా నియమితులై జిల్లాకు విచ్చేసిన,ఎఐసిసి కార్యదర్శి వంశీచంద్ రెడ్డి ని 50 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడవర్తి శ్రీనివాసరావు తుళ్లూరు గిరి గోరింట రవి అరుణ్ రాజ్ తమ్మిశెట్టి శివ కృష్ణ మరియు అయినాల సాకేత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది.

## గుండెపోటుతో మహిళ హఠాత్మరణం

**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (న్యూస్ తెలంగాణ)**:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఉమ్మడి రేగళ్ళ గ్రామ పంచాయతీలోని దూద్య తండాలో నివాసులు అజ్మీరా హచ్య సతీమణి దస్లి వయసు 55 సం"రాలు శుక్రవారం రోజు ఉదయం సుమారు 8 గంటల సమయంలో హఠాత్తుగా మరణించింది. దస్లి మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. హచ్య %-% దస్లి దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒకరు కుమారుడు, అందరికీ పెళ్ళిలు అయినాయి. దస్లి ప్రతి రోజు అందరితో కలిసి మెలిసి సరదాగా ఉండేదని దస్లి మరణం మాకు తీరని లోటు అని గ్రామప్రజలు వాపోతున్నారు.

## యూజీడీ అభివృద్ధి...పనులలో వేగం పెంచాల

**అధికారులను కోరిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

**కాలనీ వాసులతో కలిసి అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలించిన:మాజీ మేయర్, కాలనీ వాసులు**



**మేడిపల్లి జూలై 11 ( న్యూస్ తెలంగాణ)**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మొదటి వార్డులో రూ.80 లక్షల వ్యయంతో అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా చెరువు వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ పనులలో వేగం పెంచాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,అధికారులను కోరారు. కాలనీ ప్రజలతో కలిసి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే కాలనీ పరిధిలోని ప్రజలు తమ తమ ఇండ్లకు వ్యక్తిగత లైన్లను అధికారుల, కాంట్రాక్టర్ సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భవిష్యత్తులో ఎంతటి వరదలు వచ్చినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో అయోధ్య నగర్, సుమ కాలనీ ప్రజలకు వరద నీటి సమస్య తలెత్తదన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని,మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.అలాగే సీసీ రోడ్డు పునర్నిర్మాణం పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, బీఆర్ఎస్ నాయకులు,సుమ కాలనీ అధ్యక్షుడు పన్నాభాయ్,ఖైసర్,అక్షిత్ యాదవ్,శ్యామ్ రావు, చంద్రశేఖర్,శరత్,అనిల్, బాబూరావు,రామకృష్ణ రావు, జ్యోతి,శారదా తదితరులు పాల్గొన్నారు.




# మూడు బంగారు పతకాలు సాధించిన గారపాటి సూర్య - మాజీ ఎంపీ నామ అభినందనలు

## గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి - మాజీ ఎంపీ నామ

**భద్రాద్రి బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ (సూర్య) విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన సూర్య, ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మూడు బంగారు పతకాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాద్ లో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావును తన కార్యాలయంలో గారపాటి సూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. సూర్య సాధించిన విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణమని, చదువు ద్వారా యువత ఎంత ఉన్నత స్థాయికి చేరగలరో సూర్య సాధించిన విజయం మంచి ఉదాహరణ అని ప్రశంసించారు.గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి అని పేర్కొంటూ మూడు బంగారు పతకాలను నామ తన చేతుల మీదుగా మరోసారి సూర్య మెడలో వేసి, అభినందన పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు సేవా దృక్పథం కలిగి ఉన్న యువకుడిగా సూర్యను అభివర్ణించారు. సూర్య విద్యార్హతలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి అన్నారు. తన లాగే ఓ సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన సూర్య చిన్న వయసులోనే గ్రామ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి, ఉప సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించటం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని, గతంలో పదిహేడవ లోక్ సభ లో ఎంపీ గా ఉన్నప్పుడు సూర్య దిశా కమిటీ సభ్యునిగా మందలపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేసారని గుర్తు చేసుకున్నారు. గారపాటి సూర్య విద్యపై ఉన్న శ్రద్ధ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతోనే ఈ స్థాయికి ఎదగగలిగారని నామ అన్నారు. తన విద్యను సమాజానికి ఉపయోగపడేలా మలచుకోవాలని ఆశయంతో ముందుకు సాగుతున్న సూర్య ఇప్పటికే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కంప్యూటర్స్ లో రెండు, ఎలక్ట్రానిక్స్, న్యాయశాస్త్రం లో ఒక్కోటి చొప్పున నాలుగు డిగ్రీలు పూర్తిచేసి ప్రస్తుతం న్యాయశాస్త్రంలో డాక్టరేట్ చేయడం కోసం పరిశోధనలు



కొనసాగిస్తున్నానని నామకు తెలిపారు. నామ మాట్లాడుతూ...ఈవిధంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన యువత విద్య, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఈస్థాయికి ఎదగడం అందరికి ప్రేరణనిచ్చే విషయం అని నామ అన్నారు. ఉమ్మడి జిల్లాలో యువతకు సూర్య ఒక మార్గదర్శకంగా నిలవాలన్నారు. సూర్య మాట్లాడుతూ... తనకి ఈ గుర్తింపు కేవలం తన వ్యక్తిగత శ్రమ వల్ల మాత్రమే కాదు, తన కుటుంబం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల మద్దతుతో సాధ్యమైందన్నారు. తనకి మార్గదర్శకుడిగా ఉన్న నామ తో భవిష్యత్ లో సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనుకుంటున్నాను అని చెప్పారు. గారపాటి సూర్య ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యతో పాటు తన సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎందరో అభాగ్యులకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన చదువు ద్వారా సుదూర గమ్యాలను చేరగలమన్న సందేశాన్ని సూర్య విజయగాథ అందిస్తున్నది, నామ ఆశీస్సులతో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# పీర్జాదిగూడ కార్పొరేషన్ బోనాల పండుగకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి...

## మున్సిపల్ కమిషనర్‌కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేత



**మేడిపల్లి జూలై 11( న్యూస్ తెలంగాణ)**బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు కోరారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు,శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం,తాగునీటి సదుపాయాలు,తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని,దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి,స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిశేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు,ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో,ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభు,జావీద్ ఖాన్,మైనారిటీ అధ్యక్షుడు జిలాని పాషా,బాలరాజు,యాసారం శ్రీనివాస్,కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి,గడీల జగన్ రెడ్డి,శ్యామల నర్సింహ్మా, అశోక్,సతీష్,మల్లం వెంకటేష్ గౌడ్,ఉపేందర్, కిరణ్ నాయక్,శంకర్ రావు, పాశం నరేందర్,కిరణ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు.

## ఖమ్మంలో రక్తదానం, అన్నదానం గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ బీజేపీ నేతల మానవతా కార్యక్రమం

**ఖమ్మం, బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11:**కేంద్రమంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా పార్టీ నేతలు పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో మానవతా సందేశాన్ని విస్తరించారు.ఈ సందర్భంగా ఖమ్మం రక్షా హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. మహిళా ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, వైద్య నిపుణులు గర్భిణీలకు ప్రొటీన్లు, విటమిన్‌లతో కూడిన ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం అదే హాస్పిటల్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి యువతను రక్తదానానికి ప్రోత్సహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేసి సేవా కార్యక్రమాన్ని మరింత ఉజ్వలంగా మార్చారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని కాలువొడ్డు ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలకు ఉచితంగా భోజనం అందిస్తూ, పేదల పాలిట ఆదరణీయంగా నిలిచారు. అన్నదానం అనంతరం బండి సంజయ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తల మధ్య ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమాల్లో భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. “బండి సంజయ్ ప్రజల ఆత్మవిశ్వాసానికి చిహ్నం. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవ్వాలనే ఆయన ఆశయాన్ని మనమంతా నెరవేర్చాలి,” అని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, సన్నీ, ఉదయ ప్రతాప్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు, కార్యకర్తలు, పలువురు జిల్లా, రాష్ట్ర నాయకులు ఈ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.






న్యూస్ తెలంగాణ
శనివారం, జూలై -12- 2025
సమగ్ర తెలుగు దిన పత్రిక


# భూ సేకరణలో ఉన్న ఉత్సాహం పరిహారం అందించడంలో ఉండదా

## చింత ప్రభాకర్ ఎమ్మెల్యే సంగారెడ్డి జిల్లా (బి ఆర్ ఎస్) పార్టీ అధ్యక్షులు



సంగారెడ్డి: ( న్యూస్ తెలంగాణ తెలుగు దిన పత్రిక )జూలై 11 అసైన్ రైతుల నుంచి భూములు సేకరించడంలో చూపిన ఉత్సాహాన్ని అధికారులు భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో చూపడం లేదని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు. ఫసల్వాది, ఆరుట్ల, ఇంద్రకరణ్, కంది గ్రామాలలో %ఎవీణూ% మోడల్ లే ఔట్ వేసేందుకు ల్యాండ్ పూలింగ్ జరిగింది. భూములు సేకరించగా అందులో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 600 గజాలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకొని ఇప్పటి వరకు వారికి హక్కు పత్రాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతూ తమకు అందాల్సిన పరిహారం అందించాలని అర్జీలు పెట్టిన పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. దశాబ్దాలుగా అసైన్డ్ ల్యాండ్ నమ్ముకొని జీవన ఆధారాన్ని గడిపిన పేద రైతులు ఇప్పటికి పరిహారం అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ల్యాండ్ పూలింగ్ కోసం భూములు కోల్పోవడంతో రైతులకు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా రైతులకు అందాల్సిన రైతు బంధు, రైతు భీమా పథకాలు రావడం లేదు.... ల్యాండ్ పూలింగ్ తో రైతుల నుంచి భూముల పత్రాలను లాక్కొని ఇప్పటి లే ఔట్ వేయలేదని... రైతులు తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నారని అన్నారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు తక్షణమే పరిహారం చెల్లించాలని, లేదా వారి భూములు వారికి అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఉత్సాహంగా వన మహోత్సవం

### -మొక్కలు నాటిన చిట్టి చేతులు.
### - ఆకట్టుకున్న వన మహోత్సవ అవగాహన ర్యాలీ








ఖమ్మం, బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11:పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలని సందేశం ఇస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు శుక్రవారం వన మహోత్సవాన్ని బాధ్యతాయుతంగా, ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో , పాఠశాల మైదానంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా పాఠశాల విద్యార్థులు తమ చిట్టి చేతులతో పలు రకాల మొక్కలను  నాటారు.తాము వివిధ రకాలుగా సేకరించిన మొక్కలను ప్రత్యేకంగా గుంతలు తీసి  ఆ గుంతల్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలు , ఆయుర్వేదం మొక్కలు , భవిష్యత్తులో నీడనిచ్చే మొక్కలను ఆనందోత్సవాలతో నాటారు.తొలుత పలు డివిజన్లో ,నగర పుర వీధులలో పాఠశాల చిన్నారులు వన మహోత్సవ అవగాహన ర్యాలీ ఉల్లాసంగా నిర్వహించారు. చేతిలో పలు రకాల  సందేశాలను ఇచ్చే ప్ల కార్డులను చేత పూని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు. వన సంరక్షణ మన సంరక్షణ , నేచర్ కన్స్ట్రక్ట్ టీచెస్ యూ టు గ్రో, వృక్షో రక్షతి రక్షితః, చెట్లను మనం రక్షిస్తే అవి  మనల్ని రక్షిస్తాయి, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, వనాలు ఉంటేనే జనాలకు భవిష్యత్తు తదితర నినాదాలు ఉన్న ప్ల కార్డులతో ర్యాలీ అందరినీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ భూమి మీద బ్రతికే మానవులతోపాటు అన్ని జీవులు ప్రాణ వాయువుతోనే జీవనం కొనసాగిస్తున్నాయని, ఆ ప్రాణవాయువును మనకు చెట్ల ద్వారానే వస్తున్నదని అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లు అయ్యేంతవరకు సంరక్షించాలని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు తమ పుట్టినరోజున తప్పనిసరిగా ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు సమాజంలోని ప్రతి ఒక్కరూ వన మహోత్సవాన్ని నిర్వహించి మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అధిక జనాభా అనర్థాలకు మూలం

### - మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్




సూర్యాపేట జిల్లా బ్యూరో హుజూర్ నగర్ జులై 11: ( న్యూస్ తెలంగాణ ) ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా  ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది లింగగిరి గ్రామంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా  మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ అధిక జనాభా అనర్థాలకు మూలమన్నారు. జనాభా వృద్ధి వలన   ఆర్థిక అసమానతలు నిరుద్యోగంపెరిగి ఆహార కొరత ఏర్పడతాయన్నారు. కుటుంబ నియంత్రణ అనేది జనాభా నియంత్రణ మాత్రమే కాదని మహిళల ఆరోగ్యంతో పాటు దంపతులు తమ జీవితాల్లో సంతోషంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా.. ఆరోగ్యంగా గడపడానికి అవసరమైన స్వేచ్ఛ ఇస్తుందనీకుటుంబ ఆదాయంపై ఒత్తిడి తగ్గుతుందనీ ,జనన, మరాల రేట్ మరియు గర్భిణీ మృతులు తగ్గుతారు. పిల్లలు ఆరోగ్యంగా పెరగ గలిగే పరిస్థితి ఉంటుంది. ఇవన్నీ సాధించాలంటే కుటుంబ నియంత్రణ ఉండాల్సిందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,  పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్లు నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్ రత్నమేరీ సూపర్వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేయాలి

### - యల్క సోమయ్య గౌడ్

సూర్యాపేట జిల్లా బ్యూరో హుజూర్ నగర్ జులై 11: ( న్యూస్ తెలంగాణ )హుజూర్నగర్ పట్టణంలో కోటి ఆశలతో ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ఫణిగిరి గుట్ట ఆదర్శ కాలనీ ఇళ్ళ సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శు క్రవారం సాధన కమిటీ బృందం గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించిన అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ హుజూర్నగర్ పట్టణ పేదల సొంతింటి నెరవేర్చాలనే ఒక గొప్ప సంకల్పంతో రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి  రామస్వామి గుట్ట వద్ద 2160 ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారని వారి సంకల్పం నెరవేరెందుకు




పట్టణంలోని అర్హుల గుర్తించాలని పారదర్శకంగా పంపిణీ ఉండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి మందడి విశాల సభ్యులు ఉప్పతల్లా గోవింద్ షేక్ రహీం నందిపాటి సైదులు నగరికంటి అంజయ్య షేక్ అక్బర్ చల్లా జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులను అన్ని విధాలుగా ఆదుకోండి

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం

### తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ



మేడిపల్లి జూలై 11( న్యూస్ తెలంగాణ) తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి,ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మినిస్టర్స్ క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగ కలిసి యాదాద్రి దేవాలయ ట్రస్ట్ బోర్డులో వికలాంగులకు అవకాశం కల్పించాలని.స్థానిక సంస్థల్లో రాజకీయంగ వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి.అని యాదాద్రి దేవాలయం వద్ద ఉన్న షాప్ లలో వికలాంగులకు కొన్ని షాప్ లు కెటాయించాలని కోరారు.వారు సానుకూలంగా స్పందించి తప్పకుండ చేయిస్తానని మాట ఇచ్చారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ,వికలాంగుల సీనియర్ నాయకుడు నరేష్, రాష్ట్ర కార్యదర్శి మెరుగు శివ క్రిష్ణ,హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకురాలు కళాజ్యోతి, యశోద,తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి మీడియా ప్రతినిధి బొడ్డు వెంకన్న,చంద్రప్ప,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ 5వ డివిజన్లో ప్రజలకు తడి చెత్త,పొడి చెత్తపై అవగాహన

### - ప్రతి ఒక్కరు తడి చెత్త,పొడి చెత్తలను వేరు చేయాలి
### - ముఖ్య అతిధులుగా పాల్గొన్న కమిషనర్ శైలజ, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి






మేడిపల్లి జూలై 11 ( న్యూస్ తెలంగాణ)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్  ఐఐసిటి కాలనీలో తడి చెత్త,పొడి చెత్త వేరు చేయు విధానం,కంపోస్టు తయారు చేయు పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో  ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ శైలజ,స్థానిక మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని కాలనీవాసులకు పరిసరాల పరిశుభ్రత,ఇంటిలో తడి పొడి చెత్తలను వేరు చేసే పద్ధతులను వివరించారు.అనంతరం మున్సిపల్ సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐఐసిటి కాలనీ అధ్యక్షులు వసంతరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, బుచ్చిరెడ్డి, రుద్రధాస్,ముకేశ్,పబ్బు సత్యనారాయణ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్




ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11ఖమ్మం 11వ డివిజన్ కవిరాజ్ నగర్ రోడ్ నెంబర్ 13 లో నారాయణ స్కూల్ లో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్  హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక , హాజరయ్యి  స్కూల్ విద్యార్థులతో కలిసి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు, ఈ సందర్భంగా సరిపూడి సతీష్  మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులు ముందుగా తెలుసుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు బాగుంటుందని పట్టుదల శ్రమ ఉంటే సాధించలేనిదంటూ ఏమి ఉండదని విద్యార్థులకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎస్పై శంకర్, శ్రీనివాసరావు, ఏ జీ ఏం. యస్.రాంకీ, ఆర్ ఐ. క్రాంతి కుమార్, కో ఆర్డినేటర్.వినోద లక్ష్మి,  ప్రిన్సిపాల్ అమలోద్భవి, స్కూల్ స్టాప్ ,విద్యార్థులు పాల్గొన్నారు

## న్యాయమూర్తికి శుభాకాంక్షలు





**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11** ఇటీవల న్యాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి .రాజగోపాల్ ను శుక్రవారం ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఖమ్మం న్యాయవాద సొసైటీ డైరెక్టర్లు విరామ సమయంలో తన చాంబర్లో కలిసి పూల మొక్క బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జమ్ముల శరత్ కుమార్ రెడ్డి, కాసర రాజశేఖర్ రెడ్డి,బత్తుల బసవ పున్నయ్య, రావూరి నరసింహారావు, ఆకుల శేఖర్, హేమంత్, వెంకట్ నారాయణ గౌడ్ ,జాలావతి, ఆవుల అనురాధ, మోసెస్ క్రిస్టఫర్ తో పాటు పలువురు న్యాయవాదులు సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు

## జిల్లా విద్యాశాఖలో ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ గా జగన్ నాయక్ నియామకం



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (న్యూస్ తెలంగాణ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా విద్యాశాఖలో ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ గా ఎన్నికైన బోడు కాంప్లెక్స్ హెచ్.ఎం టేకులపల్లి మండల విద్యా శాఖ అధికారి అజ్మీరా జగన్ నాయక్ కు ఘనంగా సన్మానం చేసిన బోడు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు. జగన్ గతంలో గుండాల మండలం మండల విద్యాశాఖ అధికారిగా, బోడు స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం గా, నోడల్ ఆఫీసర్ గా పనిచేశారు. ఆయన వృత్తి సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ ను జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహా అధ్యక్షులు వి. హాథిరామ్ నాయక్ బోడు కాంప్లెక్స్ సెక్రటరీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బాలాజీ, భాస్కర్ రావు, రామస్వామి, రాంబాబు, తిరుపతి, స్వర్ణలత, భానుప్రియ, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు ఆనంద్ కుటుంబానికి 1997-98 ఎస్ఎస్సి బ్యాచ్ ఆర్థికంగా చేయూత



**కేసముద్రం,జులై 11, న్యూస్ తెలంగాణ:** పదవ తరగతి 1997-98 బ్యాచ్ జడ్పీఎస్ఎస్ కేసముద్రం స్టేషన్ లో చదువుకున్న మిత్రులందరూ కేసముద్రం మండలం బేరువాడ గ్రామానికి చెందిన గుండా ఆనంద్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందగా ఆనంద్ క్లాస్మేట్స్ శుక్రవారం తన కుటుంబానికి ఆర్థిక సహాయంగా 70 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ నర్మద పేరు పై చేసి అవి పది సంవత్సరాల తర్వాత మొత్తం 1లక్ష 43 వేల రూ వచ్చే బాండును మృతుడు ఆనంద్ సతీమణి నర్మద కి అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు చాగంటి రాము,గడిపల్లి వెంకన్న,గొట్టం లోకేష్, చిలువేరు సమ్మయ్య గౌడ్, గొట్టం సుభాష్, బానోత్ బాలాజీ, అల్లి అశోక్, ముదిగిరి సూరయ్య, కొండబోయిన అశోక్, ఎండి అమీర్, పబ్బతి సారంగం,బండారి వీరబ్రహ్మం,కవిత, సునీత,రమాదేవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో వరల్డ్ పాపులేషన్ డే అవగాహన కార్యక్రమం.

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11**

ప్రపంచ జనాభా దినోత్సవంను శుక్రవారం త్రివేణి స్కూల్లో విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. జనాభా పెరగటం పట్ల ప్రజలు ఎదుర్కొంటున్న మరియు ఎదుర్కోబోతున్న సమస్యలను మరియు వాటి పరిష్కారాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి.త్రివేణి డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూప్రపంచ జనాభా దినోత్సవం ద్వారా, ఐక్యరాజ్యసమితి జనాభా సంబంధిత సవాళ్లను పరిష్కరించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం యొక్క ప్రపంచ ప్రాముఖ్యతను హైలైట్ చేయాలని కోరుకుంటుంది. కాలక్రమేణా, ప్రపంచ జనాభా దినోత్సవం దృష్టి జనాభా వృద్ధి నుండి మాతృ ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, కుటుంబ నియంత్రణ వంటి విస్తృత సమస్యల వైపు మళ్లింది. మానవ హక్కులు, ముఖ్యంగా పునరుత్పత్తి హక్కులు, ఎంపికల గురించి మాట్లాడటానికి ప్రపంచ జనాభా దినోత్సవం ఒక వేదికగా మారింది అని తెలియజేశారు.ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంను జరుపుకుంటారు. ప్రపంచ జనాభా 1987 జూలై 11న 5 బిలియన్లకు చేరుకున్న రోజును 'ఫైవ్ బిలియన్ డే'గా గుర్తించారు. ఈ సంఘటన నుంచి స్ఫూర్తి పొంది, ప్రపంచ బ్యాంక్‌లో సీనియర్ డెమోగ్రాఫర్ అయిన డాక్టర్ కె.సి. జకారియా ఈ సందర్భాన్ని ప్రపంచ జనాభా దినోత్సవంగా గుర్తించాలని ప్రతిపాదించారు అని ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ లోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్లను నిర్వహించారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పోలీసుశాఖ ఆధ్వర్యంలో మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్సు సేవలు ప్రారంభం




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (న్యూస్ తెలంగాణ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో చర్ల మండలం పూసగుప్ప గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మితమైన మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్సు సేవలు ప్రారంభం. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో శుక్రవారం రోజు మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలను ప్రారంభించడం జరిగింది. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించడం జరిగింది. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా అన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం, కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని, కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని మరియు ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ... ప్రభుత్వం తరపున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ, అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం, భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు. ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఈ. శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

**- ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చెయ్యాలి.**
**- ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి.**
**- ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి**
**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**


**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (న్యూస్ తెలంగాణ)**: పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (డిఐఇఓ) ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి' హెచ్. వెంకటేశ్వర్లు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు 8,158 వేల కోట్ల రూపాయలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, రాష్ట్రంలో విద్యార్థులు ఉన్నత చదువులకి వెళ్లకుండా చేస్తున్నారని, దీని ద్వారా రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాలేజీలు సర్టిఫికెట్లు విద్యార్థులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అజిత్ అన్నారు. సర్టిఫికెట్ల కోసం కాలేజీల యజమాన్యం డబ్బులు డిమాండ్ చేస్తూ విద్యార్థులను వేధిస్తున్నారని, అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించలేని డిమాండ్ చేశారు. దూర ప్రాంతాల నుంచి కళాశాలలకు వస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యపై దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ జిల్లా సమితి సభ్యులు కమల్ నాయకులు మహేష్, రవి, వెంకటేష్, సునీల్, యోగి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలి - అదనపు కలెక్టర్ విద్యా చందన







**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (న్యూస్ తెలంగాణ):** వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మండలంలోని పలు గ్రామాలను సందర్శించి వన మహోత్సవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మైలవరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం అదే గ్రామంలో రైతు లక్ష్మీనరసు పొలంలో మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ మునగ మొక్కను నాటి ప్రారంభం చేశారు. తర్వాత మైలారం గ్రామంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మునగ, వెలగా, ఉసిరి మొక్కలను నాటి విద్యార్థులలో పర్యావరణం పై మరియు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల ఆవరణంలో నిర్మించిన "కమ్యూనిటీ మ్యాజిక్ సోక్ పిట్" ను పరిశీలించి, శుభ్రత పట్ల అవగాహన కల్పించే విధంగా దీనిని వినియోగించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పోషకాహారం, వృద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మైలవరం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీను మరియు గట్టుమల్ల నర్సరీలను సందర్శించిన ఆమె మొక్కల లభ్యతను పరిశీలించారు. ఆయా నర్సరీల్లో వివిధ రకాల మొక్కల నిల్వలు, పంపిణీ విధానాలు, మొక్కల ఆరోగ్యం తదితర అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్ మేనేజర్ రాజు, ఏపీవో, ఈసీ, టిఏ, ఎఫ్ఏ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు ఎరువుల దుకాణాలు తనిఖీ

### మానుకోట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ రావు మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న



**కేసముద్రం,జులై 11, న్యూస్ తెలంగాణ**: శుక్రవారం మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తో కలిసి పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది,ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు, ఈ పాస్ మిషన్ బ్యాలెన్స్,గోదాం బ్యాలన్స్ ను తనిఖీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రతి డీలరు విధిగా రైతులకు,బిల్లులు ఇవ్వాలని,స్టాక్ బోర్డు మీద ప్రతిరోజు ఎరువులకు సంబంధించినటువంటి, నిలువలను అప్డేట్ చేయాలని,కంపెనీకి సంబంధించిన ఓ ఫార్మ్ ఎరువుల లైసెన్స్ లో నమోదు చేసుకోవాలని వారు సూచించారు. కేసముద్రం మండలంలో ప్రైవేట్ ఎరువుల దుకాణాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,ఆగ్రో రైతు సేవ కేంద్రాలలోఈరోజు వరకు, 510 మెట్రిక్ టన్నుల యూరియా, 100 మెట్రిక్ టన్నుల డిఏపి, 43 మెట్రిక్ టన్నుల ఎం ఓ పి,113 మెట్రిక్ టన్నుల సింగిల్ సూపర్ పాస్ఫర్డ్, 612 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు,కావలసిన రైతులు ఆధార్ కార్డు తీసుకువెళ్లి ఎరువుల దుకాణాల్లో ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని వారు సూచించారు, రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు యూరియాకు బదులుగా,నానో యూరియాను వినియోగించాలని,అది కూడా యూరియా లాగా మాత్రమే పనిచేస్తుందని వారు సూచించారు.మండలంలో సరిపడ యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని రైతులెవరు ఆందోళన చెందువద్దని వారు కోరారు,ఎవరైనా డీలరు,యూరియాను బ్లాక్ మార్కెటింగ్ తరలించిన, కృత్రిమ కొరత సృష్టించిన, ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు విక్రయించిన, అటువంటి ఎరువుల యాజమాన్యలపై 6%ఋ% కేసు తోపాటు ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారము శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానంపై హర్షం వ్యక్తం

### బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### - కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా ఉంటారు.

### - ముఖ్యమంత్రి, మంత్రి ఎమ్మెల్యే ఫ్లెక్సీ కి పాలాభిషేకం

**సూర్యాపేట జిల్లా బ్యూరో కోదాడ, జూలై, 11:( న్యూస్ తెలంగాణ )**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లెరేషన్ సభలో, జోడో యాత్రలో తమ నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ప్రకారం తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బీసీల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాలు బలోపేతం అయ్యేందుకు ఈ బిల్లు ఎంతో దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషాబోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు రామినేని శ్రీనివాసరావు చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లూరి అచ్చయ్య,బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగం నరేష్,చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, మైలారి శెట్టి సైదయ్య, అమర గాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి పై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు కొట్టివేత ..

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11**



2014 సంవత్సరంలో భూక్య రాంజీ సతీమణి కళావతి తనకు ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తాననీ మోసం చేశారని ఆరోపిస్తూ.. ప్రవేట్ కంప్లైంట్ ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు అనంతరం ఆ కేసును ఎస్సీ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం కోర్టుకు బదిలీ అయింది. విచారణ ప్రారంభించిన న్యాయస్థానం పలువురు సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కాకపోవడంతో శుక్రవారం కేసును కొట్టివేస్తూ , రేణుక చౌదరిని నిర్దోషిగా వెల్లడిస్తూ ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి దేవినేని రాంప్రసాద్ రావు తీర్పు వెల్లడించారు. రేణుక చౌదరి తరఫున సీనియర్ న్యాయవాదులు ఎం. నిరంజన్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. న్యాయస్థానం రేణుకా చౌదరిని నిర్దోషిగా వెల్లడించడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్ హర్షం వ్యక్తం చేశారు

## చల్ల వంశీ చంద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు





**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11** రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన ఇందిరా నరసింహారావు సారథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి ని డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాసరి పూర్ణ మాట్లాడుతూ వడ్డెబోయిన నరసింహారావు ఆశీస్సులతో ఏకగ్రీవంగా డివిజన్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేసినందుకు పార్టీ సంస్థ గత నిర్మాణం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని వంశీచంద్ రెడ్డి కి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తూ బీసీల తరఫున ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఘనత రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు డివిజన్ సెక్రెటరీ నాగశెట్టి రాధాకృష్ణ,బండారి శ్రీను, అని శెట్టి గిరి, రాకోండే కృష్ణ, గోజు వీరన్న,కందికొండ శ్రీను, కంబాల అచ్యుత ప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు మార్కపుడి నాగభూషణం, గార్ల వెంకన్న, బొడ్డు మధు, డివిజన్ మహిళ పంది ఉమా, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే ఖాజా, మహమ్మద్ జానీ, డివిజన్ మైనార్టీ మహిళలు ఎస్.కె సైదాబీ, ముంతాజ్, హారిక, బిబీ, తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ మండలంలో పులి సంచారం

**సిరికొండ ప్రతినిధి, జూలై 11 ( న్యూస్ తెలంగాణ )**



నిజాంబాద్ జిల్లా సిరికొండ అటవీ రేంజ్ పరిధిలోని తాటిపల్లి గ్రామంలో, పులి అడుగుజాడలు కనపడడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళన గురవుతున్న సంఘటన సిరికొండ మండలంలో చోటుచేసుకుంది . అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ, కమ్మరపల్లి రేంజ్ పరిధిలోని, తాటిపల్లి జినిగ్యాల, గ్రామాల పరిధిలో గల మల్లంకుంట, అట్లాకుంట, చెరువుల పరిసరాలలో , 512 జి ఏ, గా పిలవబడే మగ పులి కాలి గుర్తులను ఏనిమల్ ట్రాకర్, వెంకట్ గుర్తించినట్లు, డివిజనల్ ఫారెస్ట్ అధికారి, భవాని శంకర్, సిరికొండ, కమ్మర్పల్లి రేంజ్ అధికారి, రవీందర్ లు తెలిపారు, గతంలో పెద్దపులి ఏటూరు నగరం, ఖానాపూర్ అడవులలో సంచరించేదని, ప్రస్తుతం, జగిత్యాల జిల్లా కొడిమ్యాల, రాజన్న సిరిసిల్ల లోని వేములవాడ, నిజాంబాద్ జిల్లాలోని సిరికొండ, కమ్మర్పల్లి రేంజ్ పరిధిలో సంచరిస్తుందని, పరిసర ప్రాంతాల ప్రజలు, పశువుల కాపరులు అడవిలోకి వెళ్ళేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పులి జాడ కనబడితే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

# ఇంకుడు గుంతలో పడి మూడేళ్ల బాలుడు మృతి




**సిరికొండ ప్రతినిధి, జూలై 11 ( న్యూస్ తెలంగాణ)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో కొత్త కుమ్మరి సాయిలు రాణి, దంపతుల మూడు సంవత్సరాల రిత్విక్, మూడు చక్రాల సైకిల్ తొక్కుకుంటూ ఆడుకుంటూ, ఇంటి ముందర వాకిట్లో ఉన్న, ఇంకుడు గుంతలో పడి మరణించాడు, తల్లి ఇంట్లో బీడీలు చేసుకుంటూ ఉండగా చిన్నారి బాలుడు కనపడకపోవడంతో ఆందోళనకు గురైన రాణి బయటకెళ్ళి పరిశీలించగా ఇంకుడు గుంతలో కనిపించగా వెంటనే బయటకు తీయగా అప్పటికే బాలుడు మరణించాడు, ఈ ఘటన మొత్తం రెండు నిమిషాల్లోనే జరిగినట్లు గ్రామస్తులు ద్వారా తెలిసింది. బ్రతుకుతెరువు కోసం గల్ఫ్ బాట పట్టిన తండ్రి సాయిలు గత మూడు సంవత్సరాలుగా దుబాయ్ లోనే వున్నా సాయిలు చిన్నారి రిత్విక్ ను ఒక్కసారి కూడా కనులారా చూడకపోవడం తో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి, సాయిలు వెంటనే ఇండియాకు వస్తున్నట్లు తెలిసింది.

# మతిస్థిమితం లేని ఇద్దరినీ అన్నం ఫౌండేషన్ కు తరలించిన రెహమాన్ ఏసీపీ, ఎస్ఐ కు ప్రత్యేక అభినందనలు..



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11** వైరా పట్టణ పరిధిలో మతిస్థిమితం కోల్పోయి రోడ్డుపై భిక్షాటన చేస్తూ తిరుగుతున్న మహిళ ను ఒక వ్యక్తిని వైరా ఏసిపి రెహమాన్, ఎస్సై రామారావు చేరదీసి, సపర్యలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి భిక్షాటన చేస్తూ జీవితం కొనసాగిస్తు అన్న ఇద్దరినీ రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రహదారి పక్కన నిద్రిస్తు చిరిగిన బట్టలు, పెరిగిన జుట్టుతో రోడ్లపై తిరుగుతుంటే పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి కడుపునిండా భోజనం పెట్టారు.ఆ ఇద్దరి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా వాళ్లు మాట్లాడిన బాష అర్థం కాలేదని ఏసీపి రెహమాన్ తెలిపారు.అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంకి తరలించారు.స్థానికులు ఏసీపీ రెహమాన్ నీ ఎస్సై రామారావుని, సిబ్బందిని అభినందించారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారానే మానవ జన్మకు సార్ధకత ఉంటుందని, ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భర్తను పరామర్శించిన డిసిసి ప్రధాన కార్యదర్శి,వెల్మ భాస్కర్ రెడ్డి



**సిరికొండ ప్రతినిధి జూన్ 11( న్యూస్ తెలంగాణ )** నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు, డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాలతో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, నిజాంబాద్ యూత్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏశాల మహేందర్ లు పోతునూర్ మాజీ సర్పంచ్ భర్త బాలయ్య అనారోగ్యంతో జిల్లా కేంద్రంలో గల ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు, మాజీ సర్పంచ్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. భాస్కర్ రెడ్డి వెంట, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆకాష్ రెడ్డి , మోపాల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కల్పోల్ వంశీ , జక్రాన్ పల్లి మండల యూత్ అధ్యక్షులు నడుకుడ వెంకటేష్ తిరుపతి లు పాల్గొన్నారు.

# స్ఫూర్తి కుటుంబం- తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణం నందు ఘనంగా శ్రీ విశ్వ గురుపౌర్ణమి వేడుకలు

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11**

ఆధ్యాత్మిక గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి స్థాపించిన స్ఫూర్తి కుటుంబం-తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని రోటరీ నగర్ ప్రాంతంలో గల ఎస్.ఆర్. ఫంక్షన్ నందు వారి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రొఫెసర్ సి. సరిత ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోపన్యాసం చేసారు. సభనుద్దేశించి మాట్లాడుతూ, “ఇతరుల భావాలను అర్ధం చేసుకుని, సానుభూతితో వారికి సహాయం చేయాలనే ఆలోచనను కలిగించే భావమే - మానవత్వం. కానీ సామజిక వాస్తవిక పరిస్థితులు దానికి విరుద్ధంగా ఉండి, పరస్పర అనుమానం, అవమానం, అహంకార, శతృభావం వంటివి, మనిషికి వారసత్వంగా వస్తున్నాయి. వాటి ఫలితంగా మనిషి నైతిక పతనం చెందుతూ, మానవ సమాజం వినాశనం వైపు వడివడిగా అడుగులు వేస్తుంది. మనిషిలో పశు త్వాన్ని, క్రూరత్వాన్ని తొలగించి, మానవ సహజ తత్వమైన మానవత్వాన్ని మనిషిలో నాటడమే దీనికి ఏకైక పరిష్కారం. మనిషిలో మానవత్వం - సమాజంలో ఆత్మీయతా భావం స్థాపించడమే లక్ష్యంగా, శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు, వారి జీవితాన్ని మానవ జాతికి అంకితం చేసారు” అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరొక ఆత్మీయ అతిథి ఖమ్మం డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ డా. రాజశేఖర్ మాట్లాడుతూ, “ మనిషిలో మానవత్వం పెంపొందించడానికి , అలాగే ఆధ్యాత్మికంగా ప్రస్థానం సాగించడానికి



“ధ్యానమనోప్రస్థాన (ఆసన - ప్రాణాయామ -ధ్యాన) సాధనను శ్రీ గురు విశ్వస్ఫూర్తి సూత్రీకరించి మానవాళికి మార్గోపదేశం చేస్తున్నారు. ఇలాంటి గురువు దొరకడం జన్మ ధ్యన్యతే” అని తెలియజేసారు. అలాగే ఈ కార్యక్రమాలలో మరొక వైద్యాధికారి డా. డి. రామారావు కూడా ప్రసంగిస్తూ “మానవులంతా మానవతతో, వసుదైక కుటుంబంగా “గ్లోబల్ మానవతా స్ఫూర్తిని నెలకొల్పడమే ధ్యేయంగా, ఈ ట్రస్ట్ అవిరామ కృషి చేస్తుంది” అని తెలియజేసారు. ఈ గురు పౌర్ణమి కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోట్రస్టీ జె. వెంకటేశ్వరరావు, ట్రస్ట్ జోనల్ ఇంచార్జి ఎన్. రవికుమార్ లతో పాటు,, కె. వెంకటేష్, కె. రాధాకృష్ణ, శ్రీమతి శ్రీకళా రెడ్డి, శ్రీమతి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# పాలకీడు మండల కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కోసం ఎంఆర్ఓ కి వినతిపత్రం అందజేత

## - ఎంఆర్పిఎస్ పాలకీడు మండల కో ఇంచార్జ్ పోతుగంటి మధు మాదిగ



**సూర్యాపేట జిల్లా బ్యూరో పాలకీడు జూలై,11: ( న్యూస్ తెలంగాణ )**సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలోని 99, 445 సర్వే నెంబర్ నందు గల ప్రభుత్వ భూమిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎంఆర్పిఎస్ పాలకీడు మండల కో ఇంచార్జ్ పోతుగంటి మధు మాదిగ నేతృత్వంలో పాలకీడు ఎమ్మార్వో పోలె కర్ణకర్ కి పాలకీడు మండల ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయిన ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ ఇంజమూరి మల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ భవనం నిర్మాణం చేయడం కోసం స్థలం కేటాయింపుతో పాటు భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధుల సిఫారసు కు సహకరించాలని పాలకీడు ఎంఆర్ఓ పి కమలాకర్ కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ ,ఎంఆర్పిఎస్ పాలకీడు మండల కో ఇంచార్జ్ పోతుగంటి మధు మాదిగ, పాలకీడు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల బాలయ్య మాదిగ, కొత్తపల్లి సుందరయ్య మాదిగ, మాతంగి ఏసురత్నం మాదిగ, నెమ్మాది సుందరయ్య మాదిగ, మాతంగి సోమయ్య మాదిగ, నెమ్మాది కొండలు మాదిగ, ఉబ్బపల్లి సైదులు మాదిగ, మాదిగ జర్నలిస్టుల ఫోరం గరిడేపల్లి మండల అధ్యక్షులు బరిగెల విజయ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సవరణ కోసం... కండ్లు లేని నాగన్న తపన



**మహబూబాబాద్ జిల్లా పెద్దనాగారం గ్రామంలో ఘటన**

**“కండ్లు లేని నాకు ఆధార్ కరెక్షన్ ఎట్లా...? అమ్మకు 60 ఏళ్లు.. అధికారులను అడిగేది ఎలా...?”**

**ఆధార్ కార్డ్ అప్డేట్ కోసం అందుడు నాగన్న అరిగోస...**

**పలుమార్లు ఆఫీసుల చుట్టూ తిరుగుతూ .. ఏం చేయాలో తెలియడం లేదు**

**మీసేవ కేంద్రాలలో అంధులకు ఆధార్ సవరణలు అందుబాటులోకి వచ్చే విధంగా అధికారులు చూస్తే బాగుండు...!**

## అని వేదనతో మాట్లాడుతున్నాడు...అంధుడు నాగన్న.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సిహెచ్ గణేష్, జూలై 11(న్యూస్ తెలంగాణ)**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం గ్రామానికి చెందిన నాగన్న ,తన ఆధార్ కార్డ్ లో వివరాలు సరిచేయించేందుకు గత కొన్ని నెలలుగా పలుమార్లు మీసేవ కేంద్రాలు, ఆధార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ ఎక్కడి నుండీ స్పందన లేదు. ఐరిష్ స్కాన్ తప్పనిసరి అని అధికారులు చెబుతుంటే, “నాకు కండ్లు లేవు... ఐరిష్ స్కాన్ ఎలా సాధ్యం?” అనే ప్రశ్నతో నాగన్న ప్రశ్నిస్తున్న పరిస్థితి హృదయాన్ని కలిచివేస్తోంది.వయసుతో మెల్లగా కదలుతున్న తల్లి కూడా ఆయన వెంట వుంది. కానీ “60 ఏళ్ల అమ్మతో కలిసి అధికారుల దగ్గర తిరుగుతూ అడగడమే ఓ పెద్ద బాధ.”ఆధార్ సెంటర్ సిబ్బంది ు “ఐరిష్ స్కాన్ లేకుండా అప్డేట్ కుదరదు” అంటూ తిరస్కరిస్తున్నారు.దీంతో, దృష్టిలేని వ్యక్తులైన వారు ఆధార్ వివరాల్లో మార్పులు చేసుకోవడం అసాధ్యమవుతోంది.అంధులకు ఐరిష్ స్కాన్ మినహాయింపు, ఇతర ప్రత్యామ్నాయాలు అందుబాటులోకి తేవాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మీసేవ కేంద్రాల్లో అంధులకు ప్రత్యేక సదుపాయాలు ఉండాలని , బయోమెట్రిక్ మినహాయింపు ప్రక్రియను మరింత సులభతరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## మహిళలకు ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలి.

**- ఏపీఎం నరసయ్య.**



చిలుకూరు జూలై 11:( న్యూస్ తెలంగాణ )మహిళలకు ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని చిలుకూరు మండల ఏపీఎం నరసయ్య, అన్నారు. శుక్రవారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా కళాజాత బృందాలతో మహిళలకు ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలను గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ఏ,పీ,ఎం, నరసయ్య, మాట్లాడుతూ. మహిళలు సంఘాలలో చేరడం వలన పొందే లాభాలు, ఇన్సూరెన్స్ ద్వారా లోన్ బీమా, ప్రమాద బీమా సౌకర్యాలను మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు గోదామ్స్, సంఘాలకు బస్సులు, క్యాంటీన్లు, మొబైల్ ఫిష్ మార్కెటింగ్, శ్రీనిధి ద్వారా డైరీ యూనిట్స్ బ్యాక్ యాడ్ పౌల్ట్రీ క్రింద నాటు కోళ్ల పెంపకం మినిట్స్ ఏర్పాటు చేయడం, కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడం వంటి ఇతర అన్ని పథకాలపై అవగాహన కల్పించ డం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు, వివో లు, ఓబీలు, వివో ఎస్, సమ భావన సంఘాల సభ్యులు కళాజాత బృందం, మహిళలు పాల్గొనడం జరిగింది.

## సిరికొండ మండల బిజి సంఘం అధ్యక్షులుగా, గ్యామా శోభన్



సిరికొండ ప్రతినిధి జూలై 11( న్యూస్ తెలంగాణ )తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఆదేశాలతో సిరికొండ మండల అధ్యక్షులుగా గ్యామా శోభన్ నియమించినట్లు, నిజాంబాద్ రూరల్ బీసీ సంఘం అధ్యక్షులు, బండారి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం శోభన్ కు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు నారా గౌడ్, అందజేశారు, ఈ సందర్భంగా గ్రామ శోభన్ మాట్లాడుతూ, మండలంలో బీసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కార్పొరేటర్ చామకూరి



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూలై 11

శుక్రవారం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ లబ్ధిదారుని ఇంటికి వెళ్ళి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, భాస్కర్, నర్సిరెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, శ్యామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ రైల్వే ఉద్యోగి మృతి



కేసముద్రం,జులై 11, న్యూస్ తెలంగాణ: కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ కి చెందిన కోమటిరెడ్డి రామకృష్ణారెడ్డి గుండ్రాతి మడుగు రైల్వే స్టేషన్ నందు కీ మ్యాన్ గా పనిచేస్తూ కేసముద్రంలో ఉంటుండగా కొన్ని సంవత్సరాల క్రితం నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద అప్పు తీసుకొగా అట్టి అప్పు తీర్చక పోయే సరికి వారు రామకృష్ణ రెడ్డి ఇంటి వద్దకి వచ్చి ఈనెల 9న డబ్బులు ఇవ్వాలని గొడవ చేయగా రామకృష్ణారెడ్డి మానసికంగా కృంగి అట్టి అవమానం భరించలేక తను డ్యూటీ నుండి వస్తూ గడ్డి మందు తాగి రాజీవ్ నగర్ తండా సమీపంలో పడి ఉండగా,అది గమనించి అతన్ని హనుమకొండ లోని రోహిణి హాస్పిటల్ కి తీసుకువెళ్లి చికిత్స చేయిస్తు%శీ%డగా శుక్రవారం చనిపోయాడు అని రామకృష్ణారెడ్డి భార్య స్రవంతి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

## గల్ఫ్ లో ఇందల్వాయి వాసి మృతి

ఇందల్వాయి (ప్రతినిధి ) 11 జులై న్యూస్ తెలంగాణా నిజామాబాదు జిల్లా ఇందల్వాయి మండలం ఇందల్వాయి గ్రామ నివాసి అయినా నిరడి భోజన్న దుబాయ్ లో శుక్రవారం రోజున ఉదయం అనారోగ్యం తో మృతి చెందినాడు. ఈ విషయం ను దుబాయ్ లో ఉన్న మిత్రుల ద్వారా సమాచారం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు కన్నీరుము న్నీరుగా విలపిస్తున్నారు. బ్రతుకు దెరువు కోసం దుబాయ్ వెళ్లి అనారోగ్యం తో మృతి చెందిన భోజన్న కు భార్య పిల్లలు ఉన్నారు. భోజన్న మృతి తో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం చొరవ చూపి మృతి ని మృత దేహాన్ని తొందరగా ఇండియా రప్పించాలని కుటుంబ సభ్య లు కోరినారు.మృతుడు కుటుంబన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదు కోవాలని గ్రామస్తులు కోరినారు. భోజన్న కుటుంబ సభ్యులు రోదిస్తుంటే గ్రామ ప్రజలు కూడా కన్నీరు పెట్టుకున్నారు.

## సిరికొండ 532 సర్వే నంబర్ భూముల సమస్యను పరిష్కరించకుంటే ప్రజా ఆగ్రహం తప్పదు. సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు ఆర్. రమేష్.



సిరికొండ ప్రతినిధి జూలై 11 (న్యూస్ తెలంగాణ )

సిరికొండ 532 సర్వే నంబర్ భూముల సమస్యను పరిష్కరించకుంటే ప్రజా ఆగ్రహం తప్పదని, హైకోర్టు ఆర్డర్ ఉన్న భూముల సమస్య పరిష్కరించకుండా రెవెన్యూ అటవీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సహనం నశించిన లబ్ధిదారులు భూములల్లోకి వెళ్లడం ఖాయం అని సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు ఆర్.రమేష్ హేచ్చరించారు. శు క్రవారం నాడు సిరికొండ కేంద్రంలో లబ్ధిదారులతొ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా, ఆర్.రమేష్లి మాట్లాడుతు సిరికొండకు సంబంధించిన 532 సర్వేనెంబర్ లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. పట్టాలు ఇచ్చి 19సంవత్సరాలు అయినా నుండి అటవీశాఖ, రెవిన్యూ శాఖ అధికారులు లబ్ధిదారులను అడ్డుకుంటున్నారు అన్నారు. హైకోర్టు లబ్ధిదారులకు అనుకూలంగా ఆర్డర్ ఇచ్చిన అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. భూమి మీదికి వెళ్లిన ప్రతిసారి అధికారులు హామీలు ఇవ్వడం, తర్వాత కాలయాపన చేయడం తప్ప పరిష్కారానికి పూనుకోవడం లేదన్నారు,సహనం నశించిన లబ్ధిదారులు ఇక భూములను చదును చేసే పనులు పెద్ద ఎత్తున చేపడతారని ఎవరు అడ్డుకున్నా ఈసారి తగ్గేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి తెచ్చిందని కానీ సమస్యల పరిష్కారంలో తాత్సారాం చేస్తుంది అన్నారు. సిరికొండకు సంబంధించిన రెండు పడక గదుల ఇండ్ల సమస్యను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు అని ఆయన ఆరోపించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, పూర్తిగా నిర్లక్ష్య వైఖరి వీడలన్నారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, ఈ రమేష్, బి కిషోర్, ఎం. పండరి, ఎం. అశోక్, బి.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఉర్దూ ఘర్ షాధీ ఖానా కేసముద్రం మండల అధ్యక్షులు ఎండీ రజాక్ ఖాన్



కేసముద్రం,జులై 11, న్యూస్ తెలంగాణ: కేసముద్రం పట్టణ కేంద్రంలోని మస్జిద్ లో శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ తర్వాత విలేకరుల సమావేశం నిర్వహించిన ఉర్దూ ఘర్ షాధీ ఖానా కేసముద్రం మండల అధ్యక్షులు ఎండీ రజాక్ ఖాన్.మాట్లాడుతూ కేసముద్రం మండల ముస్లిం ప్రజల చిరకాల కోరిక ఉర్దూ ఘర్ షాధీ ఖానా మంజూరు చేసి రాష్ట్ర మంత్రుల ద్వారా శంకుస్థాపన చేయించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కి,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డికి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు కి, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేసముద్రం మండల ముస్లిం ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు.ఈ సమావేశంలో మండల షాది ఖానా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలాల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ,షాది ఖానా కమిటీ గౌరవ సలహాదారులు షేక్ హాశం,షేక్ ముజ్జు, కేసముద్రం మస్జిద్ ఏ రెహమానియా కమిటీ అధ్యక్షులు ఎండీ రఫీ ఖాన్,ఉపాధ్యక్షులు షేక్ అమీర్,ఎండి నయీం, కోశాధికారి ఎండి ఖలీల్,కమిటీ సభ్యులు నవాజ్,నూరుద్దీన్, హఫీజ్,ఖాసీం,మైనొద్దిన్, అంకుష్,ఇబ్రహీం, బాబా తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి

**- రెండు లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే**

న్యూస్ తెలంగాణ ఉమ్మడి పాలమూరు: వనపర్తి నియోజకవర్గం పరిధిలోని ఖిల్లా ఘణపురం మండలం షాపూర్ గ్రామ ఊరంచుతాండకు చెందిన మూడవత్ బద్య గత కొంతకాలంగా నారోగ్యంతో,బాధపడుతున్నాడులిమెరుగైన వైద్యం చేయించుకునేందుకు తమ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని ప్రభుత్వపరమైన ఎల్ ఓ సి మంజూరు చేయించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ని కోరడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వారికి 2 లక్షల విలువైన ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు ఈ క్రమంలో మంజూరైన ఎల్ ఓ సి నీ శుక్రవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు తమ ఆర్థిక స్థితిగతులు గతులను దృష్టిలో ఉంచుకొని మాకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎల్ ఓ సి నీ



మంజూరు చేయించి ఇచ్చినందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించాలి

**- ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్**
**- ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ లు హెడ్క్వార్టర్స్ లోనే ఉండాలి**
**- ప్రతి ఒక్క విద్యార్థులను పరివేక్షిస్తూ ఉండాలి**

భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం జూలై 11 (న్యూస్ తెలంగాణ): గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల బేస్ లెవెల్ విద్యా బలోపేతం కావడానికి హెచ్ఎం వార్డెన్ సబ్జెక్ట్ టీచర్లు సమన్వయంతో ఉండి రూపొందించిన ఉద్దీపకం వర్క్ బుక్ జీపిఎస్ పిల్లలకే కాకుండా ప్రైమరీ లెవెల్ పిల్లలకు కూడా నేర్పించి వారి యొక్క విద్య బలోపేతం అయ్యేవిధంగా శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శుక్రవారం నాడు బీఈడీ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రధానోపాధ్యాయులతో గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల విద్యాభివృద్ధికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిపిఎస్ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు మరియు వారిలో నైపుణ్యాలు పెంపొందించడానికి ఉద్దీపకం వర్క్ రూపొందించి చాలా వరకు ఫలితాలు సాధించామని, ఈసారి ప్రైమరీ లెవెల్ విద్యార్థులకు కూడా ఇంగ్లీషు గణితంలో వారి సామర్థ్యాలు మెరుగుపడేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే పాఠశాలలకు సరఫరా చేసిన నోటుబుక్కులు టెక్స్ట్ బుక్కులు యూనిఫామ్ లు వెంటనే సరఫరా చేయాలని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం తాజా కూరగాయలతో వంట చేసి వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. కూరగాయలు వారానికి ఒకసారి కాకుండా మూడు రోజులకు ఒకసారి కొనుగోలు చేసే విధంగా సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లకు సూచనలు ఇవ్వాలని, హెచ్ఎం వార్డెన్ కోఆర్డినేషన్తో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ నడుస్తున్నందున మూడు నెలలు పిల్లల




పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గోదావరి వరదల వలన వాగులు వంకలు పొంగి పొర్లవచ్చని, పిల్లలు ఎవరిని అటువైపు పోకుండా చూడాలని, పాఠశాలల్లో కరెంట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పాఠశాల ఆవరణ మరియు డార్మెటరీ, వంటగది, డైనింగ్ హాల్ శుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రిపూట పిల్లలు ఎవరిని బయటికి రాకుండా చూడాలని అన్నారు. ఉన్న పిఎస్సి డాక్టర్లతో వారికి అవగాహన కల్పించి పిల్లలు అస్వస్థకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు చేసే విధంగా చూడాలని అన్నారు. పిల్లలు మానసికంగా, శారీరకంగా మేధాశక్తి పెరిగే విధంగా ప్రతిరోజు జరిగే పీరియడ్ లతో పాటు ఎక్స్ట్రా పీరియడ్ గా క్విజ్, వ్యాసరచన పోటీలు, నాటికలు, ఏకపాత్రాభినయంలు, డ్రాయింగ్ పెయింటింగ్ వంటి అలాగే బాలికలకు కుట్లు అల్లికలు వంటి నేర్చుకునే విధంగా వారికి ప్రతిరోజు అవగాహన కల్పించాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో టీవీలు ఉన్నాయని లేని చోట కూడా సరఫరా చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏసీఎంఒలు రాములు, రమేష్, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ మరియు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.